

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 75 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 6, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# వర్గీకరణ అమలులో..

# వ్యత్యాసం !

## ఏబీసీ కేటగిరీలో తప్పులు దొర్లాయని ఆరోపణలు

సవరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

ఏబీసీ వర్గీకరణను చారిత్రాత్మక విజయంగా తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ నిర్ణయంలో కఠోరమైన శ్రమ ఉంది

ఒత్తిళ్ళను తట్టుకొని వర్గీకరణ చేయడం మామూలు విషయం కాదు

గెజిట్ చట్టభద్రతలకు ఇంకా సమయముంది

సవరించుకుందాం కలిసుందాం

పోట్లాటలకు పోయి ప్రజల్ని తప్పుతో పట్టియోద్దు

సీఎం రేవంత్ రెడ్డిని అభినందించకపోయిన పర్లేదు విమర్శించి తప్పులో పడకండి

డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

ఎస్సీ వర్గీకరణ ఒక అద్భుతమైన చారిత్రాత్మక విజయమని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు. ఎస్సీ వర్గీకరణ కేటగిరీలలో స్వల్ప మార్పులు సంభవించి అవరోధాలకు దారితీసాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పత్రిక సమూహంగా ఆధారాలను వెల్లడించడాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. 15శాతం జనాభా కలిగిన “సి”కేటగిరికి ఐదు శాతం రిజర్వేషన్స్ కల్పించినప్పుడు 33శాతం జనాభా కలిగిన “బి”కేటగిరికి 9శాతం రిజర్వేషన్స్ కల్పించడం పట్ల ఆందోళనలు మొదలయ్యాయన్నారు. సుమారుగా 11 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందేనన్నారు.కుల ప్రాతిపదికన జరగాల్సిన వర్గీకరణ యావత్ ఎస్సీ వర్గాలలో కిందిస్థాయి వర్గాలకు చెందిన వాళ్లను అనాదికాలం నుండి వస్తున్న కులాలను మార్చడం వల్ల మధ్యస్థంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితిలు ఎదురవుతున్నాయన్నారు. సర్దుకుపోయే గుణంతో ముందుకు సాగగలిగితే సమస్తం సవ్యంగా ఉంటుందన్నారు. జనాభా లెక్కల ఆధారంగా ఆయా కేటగిరీలకు సమానమైన రిజర్వేషన్ ఫలాలు

- మిగతా 3లో..

# సభ వాయిదాకు ప్రభుత్వ అనుమతి నిరాకరణ

లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శన వాయిదా

వర్గీకరణ అమలులో అణగారిన వర్గాలకు అన్యాయం

సవరిస్తేనే సరే సరే లేదంటే పోరాటమే..

ప్రతిష్టాత్మక నిర్ణయంలో పొరపాటులు సహించరానివి..

జనాభా లెక్కల ఆధారంగా ప్రతిఫలాల్లో వ్యత్యాసం

ఉద్యమాలు మాకు కొత్తేం కాదు.. పోరాటాలతో సాధించుకోవడం మాకు మేమే సాటీ..

నిజాయితీగా ఆలోచనతో నివృత్తి పరచాలి

సమన్యాయం మేలు చేసి మెప్పు పొందండి

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

హైదరాబాద్, (జై భీమ్ న్యూస్)

రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయబద్ధంగా 11శాతంవాటా రావాల్సి ఉన్నా.. కుట్రపూరితంగా 9శాతం రిజర్వేషన్లను మాత్రమే కేటాయించారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తే,32 లక్షల జనాభా ఉన్న మాదిగలకు ఏ ప్రాతిపాదికన చూసినా 11 శాతం రిజర్వేషన్లను కేటాయించాల్సి ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేయాలని, లోపాలుంటే సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ అంశంపై బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కమిషన్ సిఫార్సు చేసిన గ్రూపుల్లో కులాల కేటాయింపు సరిగ్గా లేదని, అత్యంత వెనుకబడ్డ కులంలోకి, అత్యంత అభివృద్ధి చెందిన కులాలని ఎలా చేరుస్తారని ప్రశ్నించారు.ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ కూర్పుతో అభివృద్ధి చెందిన బలాలు.. వెనుకబడ్డ కులాలను దోచుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వర్గీకరణ మాదిగల ప్రాతినిధ్యం తగ్గించి మాలలు ప్రాతినిధ్యం పెంచేలా ఉందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఒత్తిడికి తలొగ్గారని విమర్శించారు.వర్గీకరణలో గ్రూపులు అశాస్త్రీయంగా ఉన్నాయని ఆరోపించారు.ఇంత అన్యాయం జరుగుతున్నా మాదిగ సామాజిక వర్గం నుంచి వచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహా ఏమీ చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ల వాటా కోసం కొట్లాడకపోతే ఏలా అని మంత్రిని ప్రశ్నించారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో చర్చ జరిపి 11 శాతం రిజర్వేషన్ కోసం ప్రభుత్వంతో సంప్రదిస్తామని చెప్పారు.ఎమ్మెల్యే వివేక్



వెంకటస్వామి ఎస్సీల్లోని ఇతర కులాలను దెబ్బతీయడానికే గ్రూపు వర్గీకరణను ప్రస్తుతమున్న విధంగా చేశారని మండిపడ్డారు. జనాభ ప్రకారం రజర్వేషన్లుఇవ్వాలని,తగ్గించే ప్రయత్నం చెయ్యొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు.ఏ కమీషన్ వేసినా నివేదికలోనైనా వర్గీకరణకు అనుకూలంగానే రిపోర్టు వచ్చిందని చెప్పారు.తాజాగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అభిప్రాయాలు సూచనలు చేయదలుచుకున్నామని చెప్పారు.మాదిగల జనాభాకు తగ్గట్లుగానే రిజర్వేషన్ల వాటా ఉండాలని ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు. వర్గీకరణను మాలలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీం కోర్టు తీర్పు వెలివడిన తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఏకసభ్య తీర్మానం చేసిందని దుయ్యబట్టారు. హైకోర్టులో జస్టిస్ షమీమ్ నివేదిక ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండటాన్ని అంగీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు.వెల గొంతుకల ప్రదర్శన వాయిదా వేస్తున్నట్లు చెప్పాడు. సాంస్కృతిక కార్యక్రమానికి అనుమతిని ఇచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.త్వరలోనే ప్రభుత్వంతో సంప్రదించి లక్ష డప్పులు-వేల గొంతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.





## జాతీయ జర్నలిజాన్ని బలోపేతం చేద్దాం

ప్రజాస్వామ్యం గర్వపడేలా జర్నలిజం అభివృద్ధి జరగాలి

జర్నలిస్టుల హక్కులకు భంగం వాటిల్లొద్దు

జర్నలిజాన్ని బలోపేతం చేయడానికి ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ కోర్ కమిటీ జాతీయ కార్యవర్గాన్ని విస్తరించింది

భారతదేశంలో పత్రికా పాత్రను బలోపేతం చేయడం కొత్త నాయకత్వం లక్ష్యం

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

## సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

## బంగారం ధరలు పరుగు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి. జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

# దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

**అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు**

**ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంభోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి. స్వచ్ఛమైన రాజకీయాలు చేయడం గురించి మాట్లాడుకుంటూ ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది ఎవరు? అనేది గుర్తుంచుకోండి' అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. 70 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల 699 మంది అభ్యర్థుల పోటీపడుతున్నారు. ఈ నేతల భవితవ్యాన్ని ఢిల్లీ ఓటర్లు తేల్చనున్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పాలనా రికార్డు, సంక్షేమ పథకాలే ఆధారంగా వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని ఆశిస్తోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఈ ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు దేశ రాజధానిలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపురేఖలు ఇవ్వగలదని అంతా భావిస్తున్నారు.



## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

**8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి**

**మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 8న ఓట్ల లెక్కింపు జరుగనుంది. బిజెపి, ఆప్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించి పోరాడాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఏపార్టీకి మెజార్టీ వస్తుందనే సంగతి పక్కనపెడితే.. అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో అధికార ఆప్‌కు చెందిన ముగ్గురు కీలక నేతలు పోటీచేయడంతో ఈ నియోజకవర్గాలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ కొనసాగు తోంది. అరవింద్ కేజీవ్రాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తుండగా ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పేవాళ్లు లేకపోలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ స్వయంగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్న కేజీవ్రాల్ నాల్గవసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2020లో 21వేల687 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేజీవ్రాల్ ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి పర్వేష్ సింగ్ వర్మ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉండటంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థి గెలుస్తారనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు కొందరు వ్యక్తం చేస్తున్నారు. విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ అరవింద్ కేజీవ్రాల్‌ను మరోవైపు ఓటమి భయం వెంటాడుతుందనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ ఓడిపోతే మాత్రం రాజకీయంగా ఆయనకు గట్టి ఎదురుదెబ్బగా భావించాల్సి ఉంటుంది. ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఆమె ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఆమెకు కొంత ఇబ్బంది ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అల్కాలంబ కాంగ్రెస్ నుంచి, రమేష్ బిదురి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రమేష్ బిదురి బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పనిచేశారు. ముగ్గురు బలమైన అభ్యర్థులు కావడంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియా ఈసారి తన నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ప్రతాప్‌గంజ్ నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన సిసోడియా ఈసారి జంగ్‌పుర నుంచి బరిలో దిగారు. 2015, 2020 ఎన్నికల్లో ఆప్ నేత ప్రవీణ్ కుమార్ ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ప్రస్తుతం సిసోడియా పోటీచేయగా.. ఆయనపై తర్వీందర్ సింగ్‌ను బీజేపీ పోటీకి పెట్టగా.. కాంగ్రెస్ పర్హాద్ సూరీని పోటీకి దింపింది.

## అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

**కుదేలవుతున్న పౌల్ట్రీ పరిశ్రమ**

**చికెన్ లవర్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక**

**విజయవాడ,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడింది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రోజురోజుకీ కోళ్ల మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వినియోగదారులు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

## అక్రమిత కాశ్మీర్‌కు హమాస్

**అప్రమత్తం అయిన భారత్ నిఘా**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గోనున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దామి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

## టిటిడిలో హిందూయేతర ఉద్యోగుల తొలగింపు

**18మందిపై చర్యలకు ఛైర్మన్ ఆదేశాలు**

**తిరుమల,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 1989 ఎండోమెంట్ యాక్ట్ 1060 మేరకు హిందూమత సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసి తితిదేలో ఉద్యోగం పొందిన కొందరు అన్యమతాలను అనుసరిస్తున్నట్లు గుర్తించారు. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

**సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్):**

ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు. అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం దేందుకు వీలుగా చట్టబద్ద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన క్రిమిలేయర్‌ను తిరస్కరించినట్లు సిఎం చెప్పారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రకటన చేశారు. వర్గీకరణకు మద్దతు ప్రకటించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# వర్గీకరణ అమలులో వ్యత్యాసం

మొదటి పేజీ తరువాయి

అందబడలేదని ఆరోపణలు వస్తున్నాయన్నారు.ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కోర్టు కేసులకు తావివ్వకుండా అభ్యంతరాలకు ఆటంకాలకు గొడవలకు అల్లర్లకు ఉద్యమాలకు వ్యతిరేకతలకు అన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ ఆమోదం జరిగినట్లు ప్రభుత్వ పెద్దలు సబ్ కమిటీ పెద్దలు వివరణ ఇచ్చుకున్నారన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడి అత్యంత వేగంగా గుంజుకుంటుండగా జనవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల సభకు ముందు నివేదికను తెప్పించుకొని ఎస్సీ వర్గీకరణ అమలు పరచడం వల్ల తెలంగాణలో చరిత్ర సృష్టించాలని ప్రభుత్వం ముందస్తుగా నిర్ణయించడంలో అద్భుతమైన అమోఘమైన గొప్ప మనస్తత్వాలు దాగున్నాయన్నారు. ప్రతిపక్షాలు ఒకవైపు,పరోక్ష పక్షాలు మరోవైపు అవకాశం కొరకు ఎదురు చూస్తూ ఎక్కడ సందు దొరుకుతాయా విమర్శిద్దాం అనే కోణంలో ముమ్మరంగా గాలింపులు చేస్తూ ప్రయత్నాలు చేస్తుండగా ప్రభుత్వం ఎక్కడ అవకాశం ఇవ్వకుండా ఒకటికి రెండుసార్లు అన్ని పరిశీలించి వర్గీకరణ లెక్కల ఆధారంగా అసెంబ్లీలో వర్గీకరణ ఆమోదాన్ని నిర్ణయించి విడుదల చేయడానికి 90 శాతం మేర సమ్మతిస్తున్నప్పటికిని ఒకటి రెండు చోట్ల స్వల్ప ఒడిదోడుకులు సంభవించాయన్నారు.ఇతర రాష్ట్రాల లెక్కలను సరిపోల్చి 2011 జనాభా లెక్కల ఆధారంగా గెజిట్ రూపంలో పొందుపరిచిన విధానాన్ని అమలుపరిచారా 2024 ఇంటింటి కుటుంబ సర్వేల ఆధారంగా వర్గీకరణ కేటగిరీల ఫలితాలను నిర్ణయించారా మరొక్కసారి లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు.అన్ని తట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలుపరచడం అనేది ఊహకు అందని నిర్ణయం అన్నారు. రాజకీయ సంక్షోభాలు రాజకీయ వ్యతిరేక అల్లర్లు రాజకీయ గొడవలు రాజకీయ చిచ్చులకు ఇలాంటి అవకాశాలు తావివ్వకుండా వర్గీకరణను అమలు పరచడంలో సీఎం రేవంత్ రెడ్డి ఎదుర్కొన్న తిప్పలు మామూలువి కాదన్నారు.ఇటు ప్రతిపక్షం అటు పరోక్ష పక్షం ఇరు పార్టీలు కాంగ్రెస్పై దుమారం రేపుతూ వర్గీకరణ విభేదాలు సృష్టించాలని తీవ్ర ప్రయత్నాలు చేయుచుండడం ప్రభుత్వ పెద్దలు ఎస్సీ కులస్తులు జాగ్రత్తగా పరిశీలిస్తూ సంయమనం పాటించాలన్నారు.10 సంవత్సరాల కాలంలో ఇటు బిజెపి అటు బిఆర్ఎస్ రెండు ప్రధాన పార్టీలు ఎస్సీ వర్గీకరణ పట్ల కాలయాపన మాత్రమే చేశారని దానికి తోడు వర్గాలుగా విడగొట్టి జాతులుగా విడగొట్టి రాజకీయ గొడవలు లేపి ప్రజల్ని నిండముంచిన సంగతి మర్చిపోవద్దన్నారు.సమస్య జటిలం కాకముందే కమిటీ సభ్యులతో ప్రధాన ఎస్సీ వర్గీయుల ముఖ్యులను ఒకరిద్దరిని తీసుకొని ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణలో జరిగిన లోసుగులను సవరించుకొనుటకు వినతి పత్రాలతో కూడిన సమన్వయ చర్చ నిర్వహించబడాలని తద్వారా మాత్రమే అన్ని వర్గీయులకు సంపూర్ణంగా న్యాయం జరిగే ఆస్కారం ఉందన్నారు.సభలకు అనుమతులు ఇవ్వలేదని ఒకవైపు గొడవలు పెరుగుతుండగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలుపరచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి కలదని కాంగ్రెస్ వర్గీయులు మహనీయులను గౌరవించే పనిలో ఉన్నారన్నారు. రాజకీయాలను అవసరాల కొరకు వాడుకోవడం మేధావులందరూ మానుకోవాలన్నారు.ఎస్సీ వర్గీకరణ ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని దాని పట్ల స్వల్ప అనుమానాలు అవరోధాలు ఉన్నట్లయితే మొదట్లోనే మంచి మనసుతో సమన్వయం పరుచుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతి సమస్యను వింటుందని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అంత స్పష్టంగా వివరించినప్పుడు వర్గీకరణ పట్ల ఉన్నటువంటి సమస్యలతో మంత్రుల సమక్షంలో వినతి పత్రం ఇచ్చి సవరించుకోవాలన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరగలేదని ప్రతిపక్షాలు కపట ప్రేమను ప్రదర్శిస్తుండగా కాంగ్రెస్ పార్టీ నిజాయితీ ముందు మిగతా పార్టీలు బలాదూర్ పాత్రను పోషించాయన్నారు.మంచి పనిని స్వాగతించి ప్రజలకు మేలు జరిగే విధంగా అణగారిన వర్గాలైన ఎస్సీలకు సంపూర్తిగా న్యాయం చేసే విధంగా ప్రభుత్వ పెద్దలే వర్గీకరణ ఫలాలను జనాభా లెక్కల ఆధారంగా పంచాలని గెజిట్ రూపం దాల్చకముందు న్యాయబద్ధంగా ఆయా కేటగిరీలకు రావలసిన వాటాలు ఇచ్చి తీరాలని ఎస్సీ వర్గీయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. సానుకూలమైన అంశాన్ని సమన్వయంతో చక్కపరచడంలో ప్రభుత్వం 24 గంటల పాటు అందుబాటులో ఉండడాన్ని ఎస్సీ వర్గీలంతా ఐకమత్యంగా గుర్తించాలన్నారు. సమస్యను జటిలం చేయకుండా వర్గీకరణ అంశం పట్ల ఏక మనసుతో సవరించుకొని సరిచేసుకొని ముందుకు సాగి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.

# రాష్ట్రంలో బిసి జనాభా పెరిగింది

**ఇది శాస్త్రీయమైన సర్వే**
**ఈ తరహా సర్వే ముందెన్నడూ నిర్వహించ లేదు.**
**తప్పుడు గణాంకాలతో విపక్షాలు అసత్య ప్రచారానికి దిగుతున్నారు**
**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



శాసనసభలో కులగణన సర్వే పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రావులు.పాల్గొన్న శాసనసభ్యులు రాష్ట్రంలో గతంతో పోలిస్తే బి.సి జనాభా పెరిగిందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే పూర్తిగా శాస్త్రీయ బద్ధమైందని స్వాతంత్ర్య తరువాత అత్యంత పకడ్బందీగా పూర్తి పారదర్శకంగా నిర్వహించిన సర్వే ఇదీ అని ఆయన తేల్చిచెప్పారు.2011 జనాభా లెక్కల తరువాత క్షేత్ర స్థాయిలో నిర్వహించిన కులగణన ఇదని,విపక్షాలు తప్పుడు గణాంకాలతో ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయాన్నారు బుధవారం రోజున రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, రాష్ట్ర నోడల్ అధికారి,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహించిన సర్వే పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లతో పాటు రవాణా,బి.సి సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్,లోకసభ సభ్యుడు మల్లు రవి,పిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్,శాసన మండలి సభ్యులు కోదండరాం,బల్మూరి వెంకట్ లతో పాటు శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి,వేముల వీరేశం,మందుల సామ్యేల్,వీర్లపల్లి శంకర్,అమీర్ అలీ ఖాన్,లక్ష్మీ కాంత రావు,భూపతి రెడ్డి,బొజ్జు,కుంభం అనిల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కు ముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుల సర్వే కోసం గతంలో బలహీన వర్గాల కోసం ప్రామాణిక కుల ఆధారిత డేటా సేకరించలేదని తెలిపారు.గత అధ్యయనాలు అసంపూర్ణంగా లేదా అనధికారికంగా ఉండగా, ఇది చట్టబద్ధమైన ,పూర్తి వివరాలతో కూడిన మొదటి కుల సర్వే అని ఆయన పేర్కొన్నారు. వివిధ వర్గాల సామాజిక-ఆర్థిక స్థితిగతులను అంచనా వేసి, సంక్షేమ విధానాలను రూపొందించడానికి ఈ ఫలితాలు ఉపయోగపడతాయని ఆయన హామీ ఇచ్చారు.ఈ విషయంలో ఎవరూ మాకు సవాలు చేయలేరని, ఇవే నిజమైన గణాంకాలని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.గత గణాంకాలతో పోలిస్తే బీసీ జనాభా శాతం పెరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో 51.09శాతం గా నమోదైన బీసీ జనాభా శాతం ఇప్పుడు 56.33శాతంకు పెరిగిందని తెలిపారు. అలాగే, షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ) జనాభా 9.8శాతం నుండి 10.45శాతం కు పెరిగిందని, ఇతర కులాల (ఓసీఎస్) జనాభా 21.55శాతం నుండి 15.79శాతం కు తగ్గిందని వివరించారు. అయితే బీసీ జనాభా శాతం తగ్గిందని విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అందులో వాస్తవం లేదని విపక్షాల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.బీసీ జనాభాపై నిజమైన అధ్యయనం చేయకపోతే, విపక్షాలు ఏ గణాంకాలను ఆధారంగా తీసుకుని ప్రస్తుత సంఖ్యలను పోల్చుతున్నారని అని ఆయన ప్రశ్నించారు.సర్వేను ఖచ్చితంగా అమలు చేయడానికి,లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించమన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని 94,261 ఎన్యుమ రేషన్ బ్లాక్ లుగా విభజించిందని, ప్రతి బ్లాక్ కు సుమారు 150 గృహాలను కవర్ చేసేలా మార్క్ చేశారని ఆయన చెప్పుకొచ్చారు.50 రోజుల్లో సర్వే పూర్తయిందని,పట్టణాలు విస్తరించడంతో పాటు వలసలు ఉండడంతో కొత్తగా ఎన్యుమ రేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయ్యాల్సి వచ్చిందని ఆయన వివరించారు. అటువంటి పద్ధతిలో నిర్వహించిన ఈ సర్వే రెండు దశల్లో జరిగిందని ఆయన వివరించారు మొదటి దశలో హౌస్ లిస్టింగ్ దశ (నవంబర్ 6-8, 2024) - గృహాలను గుర్తించి నమోదు చేయడం జరుగగా,రెండో దశలో ప్రధాన డేటా సేకరణ దశ (నవంబర్ 9-డిసెంబర్ 25, 2024) జరిగిందని ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇందులో పాల్గొనడం ఈ సర్వే ప్రామాణికతకు అద్దం పడుతుందన్నారు."ఈ సర్వే ద్వారా తెలంగాణ ప్రజలకు సమగ్ర డేటాను అందించడం జరిగిందన్నారు. ఇది భవిష్యత్తులో సమర్థవంతమైన పాలనకు దోహదపడుతుంది," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అధునాతన సాంకేతికత ద్వారా డేటా విశ్లేషణ జరిగిందని ఆయన చెప్పారు.సర్వే అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో ఆధునిక సాఫ్ట్‌వేర్ సాయంతో డేటా విశ్లేషణ చేపట్టారు. 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించి, 36 రోజుల్లో డేటాను డిజిటలైజ్ చేశారన్నారు. దోషాలను గుర్తించడానికి ఆటోమేటెడ్ ఎర్రర్ డిటెక్షన్ మెకానిజాన్ని ఉపయోగించారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితాలు జనాభాను అంచనా వేసేందుకు ఉపయోగపడవని, అవి ఆధార్ అనుసంధానం లేకపోవడంతో కచ్చితమైన గణాంకాలు ఇవ్వలేవని మంత్రి వివరించారు. గత ఎన్నికలలో బీసీల ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకున్నప్పటికీ, అది బీసీ జనాభా గణనకు సరైన ఆధారంగా ఉండదని అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే విపులంగా జరిగిందన్నారు. విపక్షాల వద్ద నిజమైన గణాంకాలు లేవు. వారి వాదనలు పూర్తిగా అసత్యం" అని స్పష్టం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ,"ఒకవేళ కొందరు వ్యక్తిగత సమాచారం ఇవ్వకపోయినా,ప్రభుత్వానికి ఇప్పుడు తెలంగాణ గృహాల సమగ్ర డేటాబేస్ ఉందన్నారు.

**సర్వే ఆధారంగా పాలనలో కొత్త మార్పులు..**

ఈ సర్వే ద్వారా అందిన గణాంకాలను పాలన, సంక్షేమ విధానాల్లో వినియోగిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. "ఈ సర్వే ద్వారా ప్రభుత్వం సమర్థమైన పాలన అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇది డేటా ఆధారిత పరిపాలనకు మార్గదర్శిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# డాక్టరేట్ పొందిన అదే మల్లేశం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ పరిశోధకుడు అదే మల్లేశం కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి డాక్తోరాటే ప్రకటించారు. డాక్టర్ అదే మల్లేశం నేషనల్ బ్యాక్ వార్డ్ క్లాస్సేస్ కమిషన్ అఫ్ ఇండియా %-% ఎ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ అఫ్ ఇట్స్ రికమండేషన్స్ ఇన్ తెలంగాణా స్టేట్ అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సిహెచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ అదే మల్లేశం ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# జాతీయ జర్నలిజాన్ని బలోపేతం చేద్దాం

**ప్రజాస్వామ్యం గర్వపడేలా జర్నలిజం అభివృద్ధి జరగాలి**
**జర్నలిస్టుల హక్కులకు భంగం వాటిల్లోద్దు**
**జర్నలిజాన్ని బలోపేతం చేయడానికి ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ కోర్ కమిటీ జాతీయ కార్యవర్గాన్ని విస్తరించింది**
**భారతదేశంలో పత్రికా పాత్రను బలోపేతం చేయడం కొత్త నాయకత్వం లక్ష్యం**

**న్యూఢిల్లీ (జై భీమ్ న్యూస్)**

భారతదేశంలో జర్నలిజం మరియు పత్రికా స్వేచ్ఛను బలోపేతం చేయడానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తన జాతీయ కార్యవర్గాన్ని విస్తరించినట్లు ప్రకటించింది.జాతీయ అధ్యక్షుడు కరణ్ కుమార్ నాయకత్వంలో, సంస్థ తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కొత్త సభ్యులను చేర్చుకుంది.ఈ నియామకాల్లో, బ్రిజేష్ చౌదరిని జాతీయ కన్వీనర్‌గా,సురేష్ కుమార్ మౌర్యను జాతీయ ప్రతినిధిగా, విష్ణు కొసారియాను జాతీయ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా, వివేక్ దెహారియాను జాతీయ పోషకుడిగా,అవినాష్ బసన్‌ను జాతీయ సలహాదారుగా,స్వప్నిల్ కాంబ్లేను జాతీయ కార్యనిర్వాహక సభ్యుడిగా,హిమ్మత్ సింగ్ బచానియాను జాతీయ కార్యనిర్వాహక సభ్యుడిగా నియమించారు.ఈ విస్తరణను రూపొందించడంలో జాతీయ కార్యదర్శి సతీష్ కుమార్ ఆర్య, జాతీయ ఉపాధ్యక్షుడు ఆశిష్ కుమార్ గౌతమ్ జాతీయ కోశాధికారి జితేంద్ర చౌదరి ముఖ్యమైన పాత్ర పోషించారు. జర్నలిస్టుల హక్కులు మీడియా సమగ్రత కోసం వాదించే ప్రముఖ సంస్థ అయిన ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్, ఈ విస్తరణను పత్రికా స్వేచ్ఛ, నైతిక జర్నలిజంను బలోపేతం చేయడానికి భారతదేశంలో మీడియా నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి ఒక అడుగుగా భావిస్తుంది.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు కరణ్ కుమార్ మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరాన్ని నొక్కి చెప్పారు మీడియా నిపుణుల ప్రయోజనాలను కాపాడటానికి మరియు స్వేచ్ఛాయుతమైన న్యాయమైన పత్రికను నిర్ధారించడానికి సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు. కొత్త కార్యనిర్వాహక సభ్యులను కోర్ కమిటీ అభినందించింది సమాజంలో సత్యం, జవాబుదారీతనాన్ని నిలబెట్టే చురుకైన జర్నలిజం యుగం కోసం సంస్థ ఎదురుచూస్తోంది.

# శభాష్ కానిస్టేబుల్ అలీకి సిపి అంబర్ కిషోర్ ఝా అభినందన



**వరంగల్, జై భీమ్ న్యూస్:**

ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను ప ట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబు ల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం కొచ్చి వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు పంపిం చారు వీటిని కమిషనరేట్లో సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందిజేశారు . నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు ఈ గ్రూప్లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబం ధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు మహారాష్ట్ర కు మహిళా ముఠా గా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీ సమాచారం ఇవ్వగా తిరువనంతపురం వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్కు తరలించారు దీనితో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్ కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తోపాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు కాగా అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# తీన్మార్ మల్లన్నపై హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన రెడ్డి సంఘం సభ్యులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ అర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో జరిగిన బీసీ రాజకీయ యుద్ధ బేరి సభలో వరంగల్ , నల్లగొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి కులం మీద తీవ్ర పదజలంతో కించ పరుస్తూ మాట్లాడిన వాఖ్యలు వెనక్కి తీసుకోని బేషరతుగా క్షమాపణ చెప్పాలని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన మండలంలోని ముచ్చేర్ల రెడ్డి సంఘం సభ్యులు పెద్ది ఇంద్ర సేనా రెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కంచనకుంట్ల హరి ప్రసాద్ రెడ్డి, కంచన కుంట్ల దేవల్ రెడ్డి, బండ సాయి రెడ్డి, ఓరుగంటి ఇంద్ర సేన రెడ్డి, వీసం శ్రీనివాస్ రెడ్డి, చల్లా పవన్ కుమార్ రెడ్డి, చల్లా కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# పనికి ప్రతిరూపం సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు

**ఉద్యోగ విరమణ ను పురస్కరించుకొని విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సన్మానోత్సవం**



**చౌటుప్పల్ :(జై భీమ్ న్యూస్) :**

బుధవారం 5 ఫిబ్రవరి 2025 రోజున చౌటుప్పల పట్టణ కేంద్రంలో 39 సంవత్సరముల 8 నెలల పాటు వైద్య ఆరోగ్యశాఖలో విశిష్టమైన సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన బడుగు శ్రీరాములును విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమానికి విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ స్వాగతం చేశారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు నలపరాజు లింగయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కొరకు అంకితభావంతో ఆరోగ్య సేవలు అందించిన వారిని ప్రజలు, సమాజం విస్మరించదని అన్నారు. గ్రామీణ వైద్యులు కూడా తమ పరిధిలో ఆరోగ్య సేవలు అందించి ప్రజల ప్రశంసలకు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన బడుగు శ్రీరాములు మాట్లాడుతూ పై అధికారుల పర్యవేక్షణ తో నిమిత్తం లేకుండా నా ఉద్యోగ ధర్మాన్ని పాటించడం కోసం ప్రయత్నం చేశాను.అందువలన ప్రజల్లో ఒకనిగా, వారి మనిషిగా ప్రేమ అభిమానాలను చురగొన్నాను. మీరు చూపిన ఆత్మీయతకు ధన్యుణ్ణి. ఈ అభినందన సన్మాన కార్యక్రమంలో విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు మైలారం రాజు, గంగాపురం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు నిమ్మల యాదగిరి కైరం కొండ లక్ష్మణ్ , మెగా వత్ పరమేష్ , గట్టు మల్లేష్ గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మీయులు అభిమానులు పాల్గొన్నారు.

# ఈటలపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**హుజురాబాద్ నియోజకవర్గ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు జేరిపోతుల రమేష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోన్ చేశారని వస్తున్న పుకార్లను ఖండించిన హుజురాబాద్ నియోజకవర్గ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు జేరిపోతుల రమేష్. నిఖార్సైన ఉద్యమకారుడి పై ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈటల రాజేందర్ కు రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుట్ర పన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈటల రాజేందర్ పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తి కాదని కొనియాడారు. మరొకసారి ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.

# ప్రధానీ మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలే ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు, మహిళలకు, రైతన్నలకు, యువతకు, ఎమ్మెస్ ఎంఈ లకు లాభం చేకూర్చే విధంగా మరియు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. వడ్డీ లేని రుణ పథకం, అర్బన్ చాలెంజ్ ఫండ్, ఉపాధి హామీ పథకం, గ్రామీణ సడక్ యోజన, ఆసరా పింఛన్లు, పట్టణ రూరల్ ఆవాస్ యోజన వీటికి ఎన్నో వేల కోట్ల రూపాయలు నిధుల్లో కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకొని ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమార స్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చేకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, పెద్దమ్మ నరేష్,శీలం బిక్షపతి, ఆర్మీ శ్రీనివాస్,మీసరకొండ సాంబయ్య, కందుకూరి శ్రీకాంత్,కుంభకర్ సాయి,నంద రవితేజ,సిహెచ్ మహేందర్, బాలగని రవీందర్ గౌడ్ రామిశెట్టి రమేష్ సానుగంటి రమేష్ మారం రాజేష్ వెలిగేటి రంజిత్ రెడ్డి, కోహెడ రాజు గణేష్, స్వామి, శ్రీకాంత్, రాజు యాదవ్ శివకృష్ణ రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ ఆమోదం చారిత్రాత్మక విజయం











**అంబేద్కర్,జగ్జీవన్ విగ్రహాలకు ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యేలు**

**మహనీయుల ఆశలన్నీ వర్గీకరణతో సాధ్యమయ్యాయి**

**ఎస్సీ వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి కృషి**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ఆమోదానికి వర్గాలు సృష్టిస్తే మనకే ప్రమాదం. మాహణీయుల సాక్షిగా వర్గీకరణ ఫలాలను పేద బిడ్డలకు అందించబడే విధంగా మనందరం కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మందుల సామేలు తుంగతుర్తి, కవ్వంపల్లి సత్యనారాయణ, మానకొండూరు జూకల్లు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నూలిపురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ నెల 10వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ(నట్టల నివారణ ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సర%శీ% నుండి 19 సంవత్సర%శీ% లోపు వయసు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని వీరందరికి అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం, నీరసంగా ఉండటం రక్త హీనతతో చదువు పై శ్రద్ధ చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలా వ్యాపిస్తాయి ఆరోగ్యం పై వాటి



ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎంలు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని ఉన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్చర%శీ% నుండి 2 సంవత్చర%శీ% వరకు సగం మాత్రా, 2 నుండి 19 సంవత్సరాల వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని కోరడం జరిగింది. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్‌సిలలో పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**డాక్టర్ సత్య శారద**


**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీసి సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ పథకాల కింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి , మరమ్మత్తు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల అభివృద్ధి నిమిత్తం కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన14 పనులు వివిధ పురోగ దశల్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా సర్వ శిక్షణ అభియాన్ పథకం కింద 3 కోట్ల రూపాయల వ్యయంతో 12 ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ లాబరేటరీల ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండలో వెల్‌నెస్ సెంటర్లో డాక్టర్ల కొరత







**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ఉమ్మడి జిల్లాలో నుండేకాకుండా పలు జిల్లాల్లోని హన్మకొండ సర్కారు దవాఖానా వెనకాల వున్నటువంటి వెల్ నెస్ సెంటర్ కి ఉద్యోగులు, పింఛనుదారుల వైద్యచికిత్సల కోసం వస్తుంటారు. కానీ వైద్యపరీక్షల నిర్వహణ, డాక్టర్ల కొరత వుండడంతో చాలిచాలని వైద్యం లభిస్తూడడం, ప్రత్యేక వైద్యులు లేకపోవడం, ఒక ఉన్న కూడా ఏదో అలా ఒక గంటా కన్న ఎక్కువ సమయం లేకపోవడం వలన చాలా మంది రోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని... రక్తపోటు, మధుమేహం స్థాయిల నిర్ధారణ వంటి సాధారణ పరీక్షలకూ దిక్కులేని దుస్థితి ఆ వెల్‌నెస్ సెంటర్‌దని, వైద్యపరీక్షల నిర్వహణకు రోగులు వారాల తరబడి నిరీక్షిస్తున్నారని, ఓపిక నశించి బయటకెళ్లి పరీక్షలు చేయించుకొని వచ్చిన వారికి కనీసం డాక్టరు రాసిచ్చిన మందులు పూర్తిగా ఇవ్వట్లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వెల్‌నెస్ కేంద్రంలో రోగులకు కనీస వైద్యసాయం లభించడం లేదు. పలుచోట్ల నుంచి వైద్యచికిత్సల కోసం వచ్చే రోగులను సదుపాయాల కొరత వెక్కిరిస్తోంది. పేరుకే ఈ హాస్పిటల్ ఉందని సరైన సౌకర్యాలు లేవు అని అనుభవజ్ఞులైన డాక్టర్లు లేరు. సరైన పరికరాలు లేవు. రోగులకు సరైన వైద్య పరీక్షలు కూడా ఇక్కడ జరగడం లేదు. ఈ సమస్యలపై అధికారులకు చెప్పినప్పటికీ ఎవరూ స్పందించడం లేదు. అతికస్తంగా ఇక్కడకి వచ్చి హెల్త్ కార్డు మీదనే చూపించుకోవాలని వస్తున్నా మందు?లు కూడా కొన్ని ఇక్కడ ఇస్తారు. కొన్ని బయట తెచ్చుకోమని చెబుతుంటారు. ఇక్కడకి రావటం కంటే బస్తీ దవాఖానాకు వెళ్లడం చాలా మంచిదని స్థానికులు గోడు వెళ్ళ ఇసుకుంటున్నారు. కనీసం ఇక్కడ సీనియర్ డాక్టర్లు లేరని వాపోతున్నారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, పాత్రికేయుల ఆరోగ్యసమస్యలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఆ వెల్‌నెస్ సెంటర్‌లో సమస్యలు తిష్టవేశాయి. వ్యాధులతో బాధపడేవారికి సాంత్వన చేకూర్చాల్సిన ఆ ఆసుపత్రిలో అడుగడుగునా నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఇదిలా వుంటే సినియర్ వైద్యులను నియమించాలని, ఓ వైపు వైద్యుల కొరత వేధిస్తుంటే... ఉన్నవారు వేళకు ఆసుపత్రికి రావడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు, ఫించనుదారుల వైద్యచికిత్సల కోసం ఏర్పాటుచేసిన హన్మకొండ వెల్‌నెస్ సెంటర్?లో నిపుణులైన వైద్యులను నియమించాలని, పాడైన పరికరాలను మరమ్మతు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇక్కడకు వస్తున్న రోగులు జిల్లా వైద్యఅధికారులను, జిల్లా కలెక్టర్ ని కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరీ.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వంచనగిరి ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ**

**వరంగల్ జిల్లా(గీసుగొండ) జై భీమ్ న్యూస్**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్. డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని , 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ , వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.



# త్రిషకు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి నజరానా





**తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతున్నారు**
**అండర్ 19 క్రీడాకారిని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

మహిళల అండర్ -19 ప్రపంచ కప్‌లో ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్’గా నిలిచి టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించిన గొంగడి త్రిషకి ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోటి రూపాయలు నజరానా ప్రకటించారు. మలేషియాలో జరిగిన మహిళ అండర్ -19 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన త్రిషను ముఖ్యమంత్రి అభినందించారు.కుటుంబ సభ్యులతో కలిసి గొంగడి త్రిష జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో భారతదేశం తరఫున మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.త్రిషకు కోటి రూపాయల బహుమతిని ప్రకటించిన ముఖ్యమంత్రి గారు అలాగే, అండర్ -19 ప్రపంచ కప్ టీం సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయలు, టీం హెడ్ కోచ్ నౌషీన్ అల్ ఖదీర్ కి, ట్రైనర్ షాలినికి 10 లక్షల చొప్పున బహుమతిని ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన త్రిష కలిసిన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డితో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.



# శామ్యూల్ ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి)కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కు డాక్టరేట్ అవార్డు. హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలలో పనిచేస్తున్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ శ్యాముల్ ప్రవీణ్ కుమార్ “చేంజింగ్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా - యు.యస్. రిలేషన్స్ - ఎ కేస్ స్టడీ ఆఫ్ యు.పి.ఎ. గవర్నమెంట్ టెన్యూర్ (2004 - 2014)” అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి. సమ్మలాల్ పర్యవేక్షణలో పూర్తీ చేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులకు పరిహారం

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే భూములకు సంబంధించి పలువురు రైతులకు పరిహారం అందించడం జరిగిందని, మిగిలిన రైతుల వద్ద నుండి డాక్యూమెంట్స్ సేకరించి వారికి త్వరగా పరిహారం అందేవిధంగా తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల డివిజన్ పరిధిలో గ్రీన్ఫీల్డ్ హైవే కోసం సంబంధిత భూముల రైతులకు పరిహారం చెల్లింపు అంశంపై నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, పరకాల, దామెర, శాయంపేట, మండలాల్లో సంబంధిత రైతులకు ఇప్పటి వరకూ ఎంతమందికి ఇంకా పరిహారం చెల్లించాలనే వివరాలతో పాటు క్షేత్ర స్థాయి పరిస్థితులను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భూములిచ్చిన రైతులలో పరిహారం అందని రైతుల నుండి డాక్యుమెంట్స్ సేకరించి పరిహారం అందించి త్వరగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత రైతులతో స్థానిక తహసీల్దార్లు మాట్లాడి పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, విజయలక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ అధికారం ఇక వైసిపిదే

అమరావతి,ఫిబ్రవరి5(జై భీమ్ న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు. అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు.

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణనలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



# ముదిరాజ్ తెలంగాణ బీసీల్లో ముదిరాజ్‌లే టాప్..!!

### 26 లక్షలకుపైగా జనాభాతో అగ్రస్థానం.. తాజా కులగణనలో వెల్లడైన ప్రధాన కులాల గణాంకాలు!



హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

తెలంగాణలోని బలహీనవర్గాల జాబితాలో మొదటి నుంచి అంచనా వేస్తున్న విధంగానే ముదిరాజ్‌లదే అగ్రస్థానమని వెల్లడైంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల మందికి పైగా ముదిరాజ్ (ముదిరాజ్) కులస్తులు ఉన్నారని కులగణన సర్వేలో స్పష్టమైంది. ఆ తర్వాతి స్థానంలో యాదవులున్నారని, వీరి జనాభా 20 లక్షల కంటే ఎక్కువ ఉందని తేలినట్టు సమాచారం. అలాగే తెలంగాణలో గౌడ కులస్తుల జనాభా కూడా గణనీయంగా ఉందని, వారు 16 లక్షలకు పైగా ఉన్నట్టు సర్వేలో వెల్లడైంది. ఆ తర్వాత నాలుగో స్థానంలో మున్నూరుకాపులు (మున్నూరు కాపు) ఉండగా, వారి జనాభా 13.70 లక్షలకు పైగా ఉన్నట్టు తేలింది. 5వ స్థానంలో 12 లక్షలకు పైగా జనాభాతో పద్మశాలీలున్నారని తాజా సర్వేలో వెల్లడైనట్టు తెలిసింది. తెలంగాణలో మొత్తం 1.60 కోట్ల మంది బీసీలున్నారని తాజా సర్వేలో తేలగా,ఈ ఐదు కులాలు కలిపి మొత్తం బీసీ జనాభాలో (బీసీ పాపులషన్ ) సగం మంది కంటే ఎక్కువ ఉ న్నారని సర్వే వెల్లడించింది.ఇక అగ్రవర్ణాల విషయానికి వస్తే రెడ్ల జనాభా 17 లక్షల కంటే ఎక్కువే ఉందని సర్వేలో తేలినట్టు సమాచారం. అయితే,ఈ లెక్కలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం.

**దేశవ్యాప్తంగా కుల సర్వే చేపట్టండి..**

కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం వివిధ కులాల జనాభా స్థితిగతులను అర్థం చేసుకునేందుకు తెలంగాణలో నిర్వహించిన మాదిరిగానే దేశవ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ, కుల సర్వే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మంగళవారం రాత్రి అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టగా,సభ ఆమోదం తెలిపినట్టు స్పీకర్ ప్రకటించారు. 'తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల సర్వేలో భాగంగా రాష్ట్రంలోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు (బీసీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), ఇతర బలహీన వర్గాల అభివృద్ధి కి కట్టుబడి ఉంది. వివిధ కులాల మధ్య నెలకొన్న అసమానతలను తగ్గించడానికి అనుకూల విధానాలు,అఫర్మేటివ్ పాలసీలను రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది'అని తీర్మానంలో పేర్కొన్నారు.

**సర్వే సరే..ఇప్పుడేం చేస్తారు?: కూనంనేని..**

సమగ్ర కులగణన సర్వే చేపట్టడం హర్షణీయమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.అయితే ఈ నివేదిక తర్వాత బీసీలకు జరిగే ప్రయోజనం ఏమిటో చెప్పాలని కోరారు. దీనివల్ల పెద్దగా ఉపాధి అవకాశాలు ఉంటాయని తాను భావించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే లేవని, ఉన్నవి కూడా కాంట్రాక్టు ఉద్యోగాలని, ఇందులో రిజ్వేషన్లు పాటించేందుకు అవకాశమే లేదని చెప్పారు. గతంలో నిర్వహించిన సమగ్ర సర్వేపై శాస్త్రీయత సందేహాలకు తావిస్తోందన్నారు. ప్రస్తుత సర్వేపై అనుమానాలుంటే, గ్రామసభల్లో పెట్టి, ఇంకెవరినైనా చేర్చాల్సి ఉంటే చేర్చమని సూచించారు. నివేదిక ద్వారా బీసీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా మార్చబోతున్నారో, ఎలాంటి ప్రణాళికలు రూపొందిస్తారో చెప్పాలని కోరారు.

**సర్వే వివరాలు బయటపెట్టకుండా చర్చ ఏంటి?**

సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలు సభ్యులకు ఇవ్వకుండా సభలో చర్చఎలా నిర్వహిస్తారని మండలిలో ప్రతిపక్ష నేత మధసూదనాచారి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వ నిర్ణయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని అన్నారు. ప్రకటనలు ప్రవేశపెట్టేందుకు అసెంబ్లీ వేదిక కాదని, కనీసం లోతైన చర్చ కూడా జరపకపోవడం దారుణమని ఆగ్ర హం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వేలో అన్ని వర్గాల జనాభా తగ్గిందని, ఓసీల జనాభాను మాత్రం భారీగా పెంచి చూపించారని ఆరోపించారు.

**బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వండి: బండ ప్రకాశ్..**

గత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే వివరాలు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైబ్‌సైట్‌లో ఉన్నాయని మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కోరారు. అందుకు సభ్యులు కూడా మద్దతుగా నిలుస్తారని తెలిపారు. సర్వే విషయంలో ప్రభుత్వం నుంచి సమాచారం అందకపోవడం, స్పష్టత లేకుండా సభ నిర్వహించడంపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణ చర్చలో పాల్గొన్నారు.సమగ్ర కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణపై సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

**ఎస్సి ఉపవర్గీకరణ జరపాలని సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ నియమించింది.డాక్టర్ షమీం అక్తర్ నేత్రుత్వంలోని కమిషన్ ప్రభుత్వానికి ఎస్సి వర్గీకరణ చేయాలని, ఏ విధంగా చేయాలనే 199 పేజీల సుధీర్ఘ నివేదికను అందించింది.**

**ముఖ్యంశాలు.....**

ఏకసభ్య కమిషన్ నివేదికలో ప్రభుత్వానికి సూచించిన కీలక అంశాలు

గ్రూప్ -1 -అత్యంత వెనుకబడిన కులాలు,

సంచార కులాలు -15 కులాలు (1%)

గ్రూప్ -2 - మాదిగ,మాదిగ ఉపకులాలు -18 కులాలు (9%)

గ్రూప్ - 3 - మాల - మాల ఉపకులాలు - 26 కులాలు (5%)

గ్రూప్ -1 (15 కులాలు - 1% రిజర్వేషన్)

1. బావురి
2. బేడ బుడగజంగం
3. చాచాటి
4. డక్కలి
5. జగ్గలి
6. కొల్పులవాండ్లు, పంబాల
7. మాంగ్
8. మాంగ్ ఘరోడి
9. మన్నె
10. మాష్టి
11. మాతంగి
12. మేతర్
13. ముండాలా
14. సంబన్
15. సప్రూ

**గ్రూప్ -2 (18 కులాలు - 9% రిజర్వేషన్)**

1. అరుంధతీయ
2. బైండ్ల
3. చమర్,మోచి
4. చంబార్
5. ఛండాల
6. దండాసి
7. దొంబ్,దొంబర
8. ఎల్లమ్మవాండ్లు
9. గొడరి
10. జాంబవులు
11. మాదిగ
12. మాదిగ దాసు,మాస్టిన్
13. పామిడి
14. పంచమ,పరియా
15. సమగర
16. చిందు
17. యాటల
18. వల్లువన్

గ్రూప్ -3 (26 కులాలు - 5% రిజర్వేషన్)

1. అది ఆంధ్ర,
2. అది ద్రావిడ
3. అనాముఖ్
4. ఆర్య మాల
5. అర్వ మాల
6. బరికి
7. బ్యాగర
8. సాలవదు
9. దొర్
10. చాచండి
11. గోసంగి
12. హెూలీయ
13. హెూలీయదాసరి
14. మదాసి కురువ
15. మహర్
16. మాల, మాల అయ్యవార్లు
17. మాల దాసరి
18. మాల దాసు
19. మాల హన్నాయ్
20. మాల జంగం
21. మాల మాష్టి
22. నేతకాని, మాల సాలె
23. మాల సన్యాసి
24. మితల్ అయ్యావార్లు
25. పాకీ, మోతి
26. రెల్లి



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి




**ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ లో రాణించేనా?**
**తొలి వన్డేలో కీలక మార్పులు!**
**కులదీప్ తుదిజట్టులో చోటు దక్కేనా?**
**ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ నుంచి బుమ్రా ఔట్**
**నేడు నాగ్‌పుర్? వేదికగా తొలివన్డే**
**భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పుర్? వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన టీమ్?ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్ధశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్? రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ విభాగాన్ని పరిశీలిస్తే టీ20 సిరీస్ ఆడిన భారత జట్టుకు వన్డేల్లో ఆడనున్న భారత జట్టుకు అనేక మార్పులు ఉండగా, ఇంగ్లాండ్ మాత్రం ఒక్క జో రూట్ మినహా టీ20ల్లో ఆడిన బ్యాటర్లతోనే బరిలోకి దిగనుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా, నవంబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ల్లో ఇంగ్లాండ్ ఓటమిపాలైంది. వికెట్ కీపర్ జేమీ స్మిత్ గాయం కారణంగా తొలి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి చేరుస్తూ బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది.వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న బుమ్రా.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఫోకస్ చేసింది. మరో వారం రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం తుది జట్టును బీసీసీఐ.. ఐసీసీకి అందజేయాల్సి ఉంది. మరి అప్పటిలోపైనా.. బుమ్రా అందుబాటులోకి వస్తాడా? లేదా? అన్నది ఉత్కంఠగా మారింది.ఇక ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఏకంగా 9.85 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ముఖ్యంగా రాజ్‌కోట్ టీ20లో ఐదు వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. దీంతో అతడిని వన్డే సిరీస్‌కు కూడా ఎంపిక చేశారు. ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈనెల 6న నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. ఇప్పటికే భారత జట్టు నాగ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ ప్రారంభించింది.

# కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో రోహిత్ శర్మ

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై నిర్ణయం**
**సమయం కావాలని బోర్డును కోరిన రోహిత్**

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై తన నిర్ణయం ప్రకటించనున్నట్లు సమాచారం. రిటైర్మెంట్ కాకపోయినప్పటికీ, జట్టు కెప్టెన్సీ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇప్పటికే బోర్డు ఈ దిశగా సంకేతాలు రోహిత్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించిన నేపథ్యంలో ఈ విషయాలపై చర్చ జరిగినట్లు బోర్డు వర్గాల సమాచారం. తన ఫ్యూచర్ ప్లాన్ల గురించి మరింత సమయం కావాలని రోహిత్ కోరగా, బోర్డు దానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. వెటరన్లు రోహిత్, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారు. ఇప్పటికే టీ20ల నుంచి వీరు ముగ్గురు వైదొలిగారు. 2027 వన్డే ప్రపంచకప్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టును రూపొందించాలని బీసీసీఐ కృత నిశ్చయంతో ఉంది. దీంతో రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికను త్వరగా తెలిస్తే, బోర్డు త్వరగా నిర్ణయం తేల్చుకునే అవకాశముంది. ఇక రోహిత్ వారసునిగా చాలామంది పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందరికంటే మిన్నగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను రెండు ఫార్మాట్లలోనూ కెప్టెన్ గా చేయాలని భావించినా అతని ఫిట్ నెస్ లెవల్ జట్టును ఆందోళన పరుస్తోంది. ఐదు టెస్టుల సిరీస్ లాంటి సుదీర్ఘ టోర్నీకి తను నాయకత్వం వహించగలడా..? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో బోర్డు మరిన్ని ప్రత్యమ్నాయాలపై ఫోకస్ పెట్టింది. బుమ్రా తర్వాత బోర్డు యువ ప్లేయర్ శుభమాన్ గిల్ పేరును పరిశీలిస్తోంది. అయితే అతడి ఫామ్ కలవరపరుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా టూర్లో రీ ఎంట్రీ ఇచ్చిన గిల్ ఘోరంగా విఫలమయ్యాడు. తననుతాను నిరూపించుకున్నట్లయితేనే కెప్టెన్సీ దక్కే అవకాశముంది. గిల్ తర్వత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్, కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ పై బోర్డు ఫోకస్ పెట్టింది. జైస్వాల్ వన్డేల్లో నిరూపించుకోవాల్సి ఉంది. టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటాడు. రోహిత్ రిటైర్ అయితే, అతని వారసుడిగా వన్డేల్లో జైస్వాల్ ఆడుతాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో యుక్త వయసులోనే పగ్గాలు అప్పగించి, బోర్డు సాహసం చేస్తుందా అనేది చూడాలి. ఇక పంత్.. నిలకడలేమి అతనికి మైనస్ గా మారే అవకాశముంది. పరిస్థితులతో సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు ఆడే పంత్ ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడంపై బోర్డు మల్లగుల్లాలు పడుతుంది. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ టోర్నీ తర్వాత టీమిండియా కొత్త కెప్టెన్ పై అవగాహన వచ్చే అవకాశముంది.

# రాహుల్ ద్రవిడ్ కారుకు రోడ్డు ప్రమాదం..

**గూడ్స్ ఆటో ఢీ కొన్న కారు**





టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తోన్న కారు, ఓ గూడ్స్ ఆటో ఢీ కొన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల.. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో.. రోడ్డుపై ఆటో డ్రైవర్‌తో ద్రవిడ్ వాగ్వాదానికి దిగడం కనిపిస్తోంది. ఇది చిన్న ప్రమాదమే కావడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం.. ద్రవిడ్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా లేదా ఆటో డ్రైవర్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులోని బిజీ ఏరియా కన్నింఘమ్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ లో ఆటో డ్రైవర్ వెనక నుంచి స్పీడ్ గా వచ్చి ఢీ కొట్టాడని, ద్రవిడ్ చెప్పినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి 11 సెకన్ల వీడియో వైరల్ గా మారింది. వీడియోలో.. ద్రవిడ్ కారులో నుంచి దిగి.. తన కారుకు జరిగిన డ్యామేజ్ ను పరిశీలించి, అనంతరం డ్రైవర్ ను కన్నడ భాషలో ప్రశ్నిస్తున్నట్లుగా కనిపించింది. డ్రైవర్.. యాక్సిడెంట్ ఎలా చోటు చేసుకుందో వివరిస్తున్నట్లుగా కూడా ఈ వీడియోలో ఉంది. హై గ్రౌండ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జురిడిక్షన్ లో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. కానీ ఇంకా దీనిపై అఫీషియల్ గా కంప్లైంట్ రిజిస్టర్ కాలేదని తెలిసింది. ప్రస్తుతానికి ద్రవిడ్ ఆటో డ్రైవర్ కాంటాక్ట్ నెంబర్ తీసుకుని, అక్కడి నుంచి వెళ్లిపోయారట. గతంలో (2018లో) రాహుల్ ద్రవిడ్, బెంగళూరుకు చెందిన ఓ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు సంస్థ తనను రూ.4 కోట్ల రూపాయల మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ పలువురు స్పోర్ట్స్ పరన్స్ తో పాటు ఇతర సెలబ్రిటీలను మోసం చేసినట్లు వార్తలు రాగా.. వారిలో రాహులే మొదటగా బయటకు వచ్చి తాను మోసపోయినట్లు కంప్లైంట్ ఇచ్చినట్లు ఉంది.

# ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్‌కు అభిషేక్

**జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్ళాడు**



ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్?లో అదరగొట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్? క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్?, 829 పాయింట్లతో ఈ ర్యాంక్?కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్?లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్?కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్?లో వెస్టిండీస్? బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్?లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్? రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్?లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్? జస్ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్? స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్?ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్?ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

# టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

**632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు**



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న %బూూ%20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్?. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్?తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. మున్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్? తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్? జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్? ఫ్యాన్? ఫాలోయింగ్? ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్?కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్? బేస్? సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్? ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# పెళ్లైన రెండు నెలలకే భర్తకు కీర్తీసురేష్ షాక్

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.





# కొంపముంచుతున్న ఏఐ

### మాధవన్‌కు అనుష్క ఫోన్

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2



'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయలు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.